# వలస వచ్చే వారిని నమ్మొద్దు

- జుక్కల్ గడ్డమీద పుట్టా..
- అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..
- జుక్కల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షిండే..
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలి..
- పెద్దకొడప్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం



బేగంపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 3: 'నేను జుక్కల్ గడ్డమీదనే పుట్టాను.. నిజామాబాద్, సంగారెడ్డి నుంచి వచ్చిన వలసవాదిని కాదు. మీకు అండగా ఉంటా..' అని బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే అన్నారు. మండలంలోని కాటేపల్లి, కాటేపల్లి తండా, బేగంపూర్, కాస్లాబాద్, వడ్లం, పెద్ద దేవీసింగ్ తండా, కుబ్యానాయక్ తండాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొమ్మిదేండ్లలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, గృహలక్ష్మి, పింఛన్లు, ఉచిత విద్యుత్ తదితర అనేక పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉన్నదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టే మ్యానిఫెస్టోలోని పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి కేసీఆర్ సీఎం కావాలని అన్నారు. వలసవాదుల మాటలను నమ్మి మోసపోవొద్దని సూచించారు. అభివృద్ధిని చేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే షిండేకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమాల్లో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ దేశాయ్, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రావు, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు, సీనియర్ నాయకులు సతీశ్‌యాదవ్, జఫార్‌షా, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



వడ్లంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే




వివరాలు వెల్లడిస్తున్న జుక్కల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనుచౌదరి

## మొదటిరోజు నామినేషన్లు నిల్

మద్నూర్, నవంబర్ 3: జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి ఎన్నికకు మొదటి రోజు శుక్రవారం ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనుచౌదరి తెలిపారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని చెప్పారు. నామినేషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కేంద్ర సిబ్బందితోపాటు రాష్ట్ర సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారు.



నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

## నీస్ పరీక్షకు 601 మంది హాజరు

నిజాంసాగర్, నవంబర్ 3: మండలంలోని ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 28 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన సీస్ (స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల నోడల్ అధికారి అమర్‌సింగ్ తెలిపారు. 3,6,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 672 మందికి గాను 601 మంది హాజరయ్యారని తెలిపారు. నిజాంసాగర్‌లో కొనసాగిన పరీక్షను నోడల్ అధికారి పర్యవేక్షించారు.



నిజాంసాగర్‌లో పరీక్ష తీరును పర్యవేక్షిస్తున్న నోడల్ అధికారి అమర్‌సింగ్

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ

పిట్లం, నవంబర్ 3: పిట్లం మండలకేంద్రంలోని భవిత సెంటర్‌లో ఎంఈవో దేవీసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారిణి విశాలక్ష్మి 11 దివ్యాంగ చిన్నారులతో వ్యాయామం చేయించారు. ఇంటి వద్ద చేయించాల్సిన వ్యాయామాలను దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. శిబిరంలో ఐటీఆర్టీలు కమల్ కిశోర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాయామం చేయిస్తున్న డాక్టర్ విశాలాక్షి

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బేగంపూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 3: మండలంలోని బేగంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, యువకులు సుమారు 50 మంది ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే హన్మంత్ షిండే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదేండ్లలో బేగంపూర్ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. విషయాన్ని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాం, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చలి అంజనేయులు, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజాంసాగర్, నవంబర్ 3: మహ్మద్‌నగర్ మండలంలోని గిర్నితండాలో గున్కుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో గ్రీష్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన అనంతరం కాంటా వేయించుకోవాలని కోరారు. తూకం పూర్తయిన రైతులు తమ పట్టాపాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు వివరాలు అందజేయాలని అన్నారు. కౌలు రైతులు ఆన్‌లైన్ చేయాలంటే తప్పకుండా కౌలురైతు అయి ఉండాలని అన్నారు.. కుమారుడు, భార్య, కుటుంబీకుల బ్యాంకు అకౌంట్ పెట్టడం కుదరదని తెలిపారు. కార్యక్రమంలో ఆమె వెంట సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



గిర్నితండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఈవో గ్రీష్మ, సొసైటీ సిబ్బంది

## ఉచిత నేత్ర వైద్య శిబిరం




వైద్య పరీక్షలు చేయించుకున్న వృద్ధులు

పిట్లం, నవంబర్ 3: పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నేత్ర వైద్య నిపుణుడు హరికిషన్‌రావు 60 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించారు. వారిలో ఆరుగురు దృష్టిలోపంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారిని శస్త్ర చికిత్స నిమిత్తం బోధన్ లయన్స్ కంటి దవాఖానకు ప్రత్యేక వాహనంలో తరలించారు. లయన్స్ క్లబ్ సభ్యులు కొంతం రాజు, ధన్నారపు సంతోష్, వైద్యాధికారులు శివకుమార్, సమద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

నిజాంసాగర్, నవంబర్ 3: మండల కేంద్ర ప్రజలు తమ ఇంటి పన్ను సకాలంలో చెల్లించేలా పాలకవర్గ సభ్యులు సైతం చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఉమారాణి అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి గంగారాం జమా ఖర్చుల నివేదికను చదివి వినిపించారు. ప్రజలు పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. సమావేశంలో నాయకులు సందీప్‌కుమార్, లింగాగౌడ్, కారోబార్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం

యూ ట్యూబ్ విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు

సదాశివనగర్, నవంబర్ 3: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంపై తప్పుడు వార్తను ప్రచారం చేసిన ఓ యూట్యూబ్ విలేకరిపై ఫిర్యాదు అందిందని ఎస్సై రాజు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మర్కల్ గ్రామంలో ఈనెల 2వ తేదీన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని అడ్డుకొని ప్రజలు తిరుగుబడ్డారని ఓ యూట్యూబ్ చానల్‌లో వార్త ప్రచురితం అయ్యింది. దీనిపై బీఆర్ఎస్ కుర్మ సంఘం రాష్ట్ర నాయకుడు మర్కంటి బుచ్చన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.